# నీటిబొట్టుగుట్టు

– కాయితి అప్పారావు

**గాలి ప్రకృతిని పలుకరించి ప్రశ్నించింది. అప్పుడప్పుడు పేదల తరపున నయాపైసా ఆశించకుండ వాదించడానికి సిద్ధపడ్డ రావి శాస్త్రీయంలా వుందా ప్రశ్న.**

ఇదిగో తాటిచెట్టూ! గ్రామాలన్నీ నీటి బొట్టుకు అలమటించిపోతున్నాయి. గొంతెండిపోతున్న ప్రజలు ఉమ్ముతోనే నోర్లు తడువుకుంటూ తాత్కాలికంగా దాహం తీర్చుకుంటున్నారు. ఎవడో పరాయి వాడు మనకేం చేయలేదని ఆనాడు మనమంతా వాపోయాము. కాని ఈనాడు పల్లెల్ని, పల్లె ప్రజల్ని విస్మరించారు. వాళ్ళకు తాగడానికి నీళ్ళు లేకుండా చేశారు.

"వేమా నాతోపాటు చుట్టు పక్కల" వున్న చెట్లు చేమలూ మనిషి నాటిన విత్తనాలకు కొన్ని... పక్షుల రెట్టలతో నేలపడిన విత్తనాలకు కొన్ని.... ఒకే ఒక సహాయంతో ఇంత ఎత్తు ఎదిగాము. అదే నీటిబొట్టు. వేళ్ళ ద్వారా భూమిలోనున్న నీటి బొట్టును పీల్చుకుని ఇంత పచ్చదనాన్ని నింపుకున్నాం. మనిషన్నవాడు పెరగడానికి అన్ని రకాల రుచుల హంగులు కావాలి. కాని మా జీవితాలకు నీటి బొట్టు మాత్రమే!

'రత్న గర్భ నుంచి త్రవ్వి వేయవలసినవి" రత్నాలు బంగారం కాదమ్మా! మంచి నీళ్ళు తల్లి! స్వాతంత్ర్య వచ్చిన మరుక్షణం నుంచి ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ప్రతీ గొంతుకూ నీటిబొట్టు అందేలా చూసి తదుపరి ప్రణాళికలో పరిశ్రమల మాటెత్తవలసింది. మరువకూడనిది మరచిపోయారు.' అంది ఓ ఈత చెట్టు.

అదే త్రోవను ఆ గ్రామవాసులు కొందరు ఎంతో దూరంగా ఎండలోపోయి నెత్తిన చిన్న కడవలతో దొరికిన మురికి నీటిని మోసుకొస్తున్నారు. చెప్పలకు నోచుకోని వాళ్ళు కాళ్ళకు తాటి ఈనెలతో అల్లిన చాప ముక్కలు పురికొసలతో కట్టుకుని నడుస్తున్నారు.

'మేం కూడా మీతో వస్తాం. చెంబుడు నీళ్ళయినా దొరక్క మానవు' అని పెద్దల్ని అనుసరించి వచ్చిన పిల్లలు. వాళ్ళకు గొడుగులంటూ లేవు. పచ్చని తాటి కమ్మలు మాత్రమే!..... అందరూ ఒకేచోట ఆగి నీటి కుండలు దించుకుని ఉస్సురుస్సురనుకుంటూ ఊపిరి పీల్చుకుంటున్నారు. ఆ వేడిగాల్పుల భరించలేక గాలిని తిట్టుకుంటున్నారు.

'నేనేం చేసేది చెప్పండి! భగభగ మండే సూర్య భగవాను తాపానికి నేనిలా వెడెక్కి పోయానే గాని మిమ్మల్ని కావాలని బాధ పెట్టడం కాదు తల్లీ!' అని గాలి సుడిగాలిలా మారసాగింది.

ఇసుక పడి నీళ్ళన్ని పాడైపోతాయని పరికిణీలతో, చీర చెంగులతోను నీళ్ళ కుండల్ని కప్పి వుంచారు. ఇంతలో అదే త్రోవను బంగారం చేతి సంచితోను, మరో సంచితో నీళ్ళున్న ప్లాస్టిక్ డబ్బాతోను రావడం వారంతా చూశారు.

'అదిగోరోయ్ బంగారక్క! మన మిక్కడ నానాయాతన్లూ పడుతున్నామా! దానిని తండ్రి పోతరాజు టౌన్‌లో ఆడపిల్లల హాస్టల్లో పని పిల్లగా పెట్టాడ్రామూడు పూటలా కడుపునిండా తిండి. తాగడానికి పంపునీళ్ళు, అప్పుడప్పుడు ఇంటికి కావలసినవన్నీ తెచ్చుకుంటుంది.

"అక్కడున్న గుంటల్ది పేరు–ఈళ్ళది ఊరూన్నా! సగానికి సంగా ఈల్లే మింగేస్తారా" అంది ఓ నడివయసావిడ.

'పాపం! బరువుతో రాలేక పోతున్నదిరా! ఎదురుగెల్లి సాయం చేయండ్రా! ఇందు పిక్కయి, నీళ్ళు శుభ్రం చేసుకోవడానికి తీసుకొచేస్తానంది బంగారం. మంచం మీదున్న దాంతల్లికి నేను గెంజి గాసి కాసిస్తున్నాను. పాతికేళ్ళ వడసును గంటను తల్లితో సహా ఒదివి దాంతో తండ్రి పోతరాజు పట్నంలో పరాయి దాంతో కులుకుతున్నాడు. అన్న ముసలమ్మ మాటలకు ఇద్దరు కుర్రాళ్ళు పరుగు నడకల మీద పోయి బంగారం చేతిలోని బరువందుకున్నారు.

"ఇందుగ పిక్కలు కావలసినన్ని తెచ్చానురా! హాస్టల్‌కి సరుకులందించే కామయ్య తాత బండి ఖాళీగా వస్తున్న దానిమీద కుండలు కొని జాగ్రత్తగా అమర్చి పట్టించుకొస్తున్నాను. తలొకటి తీసుకోండి"

"మరి డబ్బులల్లీ?"

"అప్పుడప్పుడు తెచ్చి ఇస్తున్నానా! కుండలకు చిన్న చిన్న సామాన్లకూ ఎప్పుడైనా డబ్బులడిగాన్రా? మీ అవసరం తీర్చడం నా బాధ్యతగా భావిస్తున్నాను. చచ్చిన వరకూ పైసా పరకా పొదుపుచేసి ఎవర్ని ఉద్ధరించడానికిరా! ఈనాటి మన రోజువారీ అవసరం! నీటిబొట్టు – కుండలు – ఇందుప పిక్కలు" అంటూ బంగారం కూడా అలసట తీర్చుకుంటూ కామయ్య బండి కోసం ఎదురుచూస్తోంది.

కాసేపటిలో కుండలతో వచ్చిన బండిని ఆపిన బంగారం "పాపం! ఎద్దులు అలసిపోయాయి. ఆ పెద్ద రబ్బరు ట్యూబులో నింపితెస్తున్న నీళ్ళు ఓ ఖాళీ కుండలో పోసి తవుడు కలిపి పెట్టు తాతా! అవి తృప్తిగా తాగి మన గ్రామం చేరుకుంటే ఆ పుణ్యం కామయ్య తాతది. మనది – మన గ్రామానిది.

"అలాగే బంగారం! బండి లాగి అవి నా కడుపుకింత కూడెడుతున్నాయి. నోర్లేనివి. ఆటి దప్పిక తీర్చడం నా ధర్మంకదు తల్లీ! మా తండ్రిదీ తాతల్ది ఇదే వరసట! ఆవు సూల్తో వుంటే దానికి పాయిసం, అరిసలు, అరిటిపళ్ళు తినిపించే వోరట! ఆడది కడుపుతో వుంటే దానికందరూ అన్నీ చేసి పెడతారే! మరి గోవు మాలచ్చికి? అనీ వోరట!...

అందరూ గ్రామం చేరుకున్నారు. బంగారం అందరకూ కుండలు ఇందుప పిక్కలు ఇచ్చి ఎవరిండ్లకు వాళ్ళను పంపి తనకోసం ఎదురుచూస్తున్న తల్లిని పలుకరించి ధైర్యం చెవుతూ కొద్దిగా భోజనం తినిపించింది. గ్లాసుతో నీళ్ళు పట్టింది.

"అక్కడి పంపు నీరు ఎంత కమ్మగా వుండమ్మా! ఇక్కడ నీరు నలకలు, కంపు, బురద వాసన.


ఆమద్దిని నీళ్ళు తాగ్గానే వాంతొంచ్చినట్టయింది. పైకి కక్కిన దాన్లో నలుసంత కప్ప పిల్ల – ఒల్లంతా వొణికిపోయింది.


అదరిపోతున్న తల్లిని అదిమి పట్టుకుని నుదుటిపై చెమటను పమిటతో తుడిచింది బంగారం.

"పట్నంలో నాయినున్న పోటు కామయ్య తాతకు తెలుసునంట! బతిమిలాడి తీసుకురా! నూసి సచ్చిపోతాను"

"అందుకేనమ్మా వారంరోజులు సెలవు పెట్టి వచ్చాను. అక్కడ చిన్నపిల్లల మీద అత్యాచారాలని పేపర్లలో పడటం, అధికారులు మాటిమాటికీ హాస్టల్‌కి రావడం జరుగుతోంది. చిన్నపిల్లలకే దిక్కులేదు. నాలాంటి దానిని పాతికేళ్ళ దానిని నీతి నిజాయితీగా బ్రతుకుతున్నానంటే ఎవర్ను నమ్ముతారు చెప్పు!" అంటుండగా కామయ్య లోనికి వచ్చాడు.

"నీ తండ్రున్నచోటికి తీసికెల్తానే బంగారం! ఆడక్కడ ఆడబోయే ఆట ఈ పేపర్లో అవుటు చేసినాడు. నాక్కూడ పంచమనిచ్చాడే! ఈ పెడ కనుదోపి అక్కడికొచ్చేసినాను. బతకడానికెన్ని మార్గాలు లేవు. నోరులేని మేకల్తోనటే ఆట!





కరపత్రం చదివిన బంగారం శరీరం కంపించింది. తల్లికా విషయం వెల్లడి చేయకుండ కామయ్య తోపాటు తానుకూడా భోంచేసి బండిలో పట్నం చేరుకున్నారు.

"ఇదే బంగారం – నా చెల్లెలు కాసులుంటున్న వూరిల్లు. రహస్యంగా దానింటినుంచి నీ తండ్రి రాటకు కట్టివుంచిన మేకను చూడు."

"అలాగే తాతా!"

ఆకలితో అరుస్తున్న మేకపోతు. తాడుతో పారి పోకుండా దూలానికి కట్టి దాని కడుపుకింత గంజి, పచ్చగడ్డి సంగతే మరచిపోయారు. దానిగోడు వినే నాథుడు వున్నా... వినే స్థితిలో లేడు పోతురాజు. ప్రక్క గదిలో అనుచరులతో కూర్చుని చీట్లాడుతూ కాల్చిన మాంసంతోను వులియబెట్టిన కల్లుతోను కడుపు నింపుకుంటున్నారు. అందరూ చెడ్డవారుం డరు. అందులో ఒకడికి మాత్రం మేకపోతు ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. తట్టుకోలేకపోతున్నాడు. దానికి జరగబోయే భయంకర మారణకాండను తలచుకుంటూ "దానికేదైనా పెట్రా పోత్రాజు" అన్నాడు జాలిగా

"ఎలాగూ సచ్చిపోతాది. దానికెందుకురా తిండి! సేనకాలం బతకడానికున్నోళ్ళకి మనకి తిండిగాని, రోజూ సచ్చిపోతున్నోళ్ళికి సుద్దదండుగరా సన్నాసి! సొమ్మసిల్లి పోతేనే అది నా మాటినేది"

"పిల్లా పాపలు గలోణ్ణి – దాని ఆకలి అరువులికి నాపేణం కటకట్లాడిపోతంది"

"నీకొక్కడికేనేట్రా పెళ్ళాం పిల్లలు... నాకూ వున్నారు. అందుకేగా ఈ మేకపోతుల్తో పెదర్శనలి స్తన్నాను. కోసేసి వొంతులేసి నావనుకో! వొచ్చిన డబ్బులు మూడ్రోజులు కర్చుకి సరిపోతాది. పెద ర్శనలో రెండువేల్దాకా వస్తాది. సాయింసేసిన గుంట గెంగుకి పైసా పరకాతో సరిపెట్టేస్తాను" అంటుండగా డోలు వాయింపుగాళ్ళు గావుకేకల్తో వచ్చేస్తున్నారు

పోతరాజు ఉత్సాహంతో ఊగిపోతున్నాడు. సహా యానికి వచ్చిన వానరమూకలు కుప్పిగంతులు వేస్తున్నాయి.

"పెదర్శన గురించి కాగితాలన్నీ పంచిపెట్నారు గదరా!"

"పంచిపెట్నాం గురూ!" ఏసిన సెనగపప్పు నము ల్తూనే..."కాగితాలు పంచిపెట్నాం గురూ! జనం గ్రౌండుకాడ గుమిగూడిపోతున్నారు" అనగానే పోతురాజు మేకపోతును మెడకున్న కన్నెతో పైకి లాక్కొచ్చాడు.

"నామాటిన్రా పోత్రాజూ! ఉరితీసే వోడికి కూడా కడుపు నిండ కోరుకున్నది పెట్టి మరీ ఉరి తీస్తారు" అంటుండగా పోతురాజు ఉంపుడుగత్తె మాకాల్తల్లితో మేకపోతుకు పసువు రాయించాడు.

డప్పుల వాయింపుల మధ్య మేకపోతును ప్రదర్శన స్థలానికి బరబర ఈడ్చుకుపోయాడు పోతరాజు.

"నాయనకొచ్చిన డబ్బుతో నీక్కొంతిప్పిస్తాను. సాయింతరమే నీ ఇంటికి నువ్వెల్లిపోదువుగాని" అని మొదటి భర్త ద్వారా పొందిన కూతుర్ని ఓదార్చింది మాకాల్తల్లి.

వెనుక గది నుంచి పొంచుని అంతా చూస్తోంది బంగారం... ఇక్కడ గ్రౌండులో డప్పుల శబ్దానికి మేకపోతు గడగడలాడిపోతోంది.

పోతరాజు మీసాల్ని మెలితిప్పి వికృతంగా అరుస్తూ మేకపోతు కంఠాన్ని పళ్ళతో కరచి పట్టుకున్నాడు. గిలగిల గింజుకుంటున్న మేకపోతు కాళ్ళను గట్టిగా పట్టుకున్నారు ఇద్దరు కుర్రాళ్ళు.

"మేకపోతు కంఠాన్ని కత్తితో ఎవరైనా క్షణంలో



## మళ్లీ మంచం ఎక్కిన అక్షయ్ కుమార్



సినిమాల్లో వచ్చే డబ్బులు చాలక బాలీవుడ్ హీరో హీరోయిన్‌లు విదేశాల్లో స్టేజ్ షోలు కూడా ఇచ్చి ఎడాపెడా సంపాదించుకుంటున్నారు. అలాంటి ఓ షోకి వెళ్లినపుడు వచ్చిన ప్రేక్షకుల్ని తృప్తి పరచడానికి తన విద్యని ప్రదర్శిస్తోంటే అక్షయ్ కుమార్‌కి నడ్డి పట్టేసిందట. డాక్టర్లు ఓ మూడు నెలల పాటు నడుం ఊపవద్దని సలహా ఇచ్చారట. ఇలా అయితే శిల్పాశెట్టికి కొంచెం కష్టమే.

నరికి పారేయగలరు. కాని దాని కంఠాన్ని పోతురాజు పళ్లతో కొరికి కొరికి చంపేస్తాడు" అని ప్రదర్శన నిర్వాహకులంటుండగా గుమికూడిన వారు చలించలేదు. ఆనందోత్సాహాలతో చప్పట్లు కొడుతున్నారు. ఆ ఆటవిక దృశ్యాన్ని దూరదర్శన్ ప్రసారం కొరకు కొందరు కెమెరాలలో బంధిస్తున్నారు.

ఆ ఘోరానికి నిరసన తెలుపటానికొచ్చిన సమాజ సేవకుల్ని జన సమూహం తరిమికొట్టడం జరిగింది. పోతురాజు అలసిపోతూ పట్టుదలతో క్రూరత్వాన్ని పెంచుకుంటూ పళ్లతో మేకపోతు కంఠాన్ని కొరికి కొరికి దానిని చంపగలిగాడు.

నోటినిండా రక్తం. చేతులకు రక్తం, రక్తపు మడుగులో స్నానం చేసిన వాడిలా కనుపిస్తున్నాడు పోతురాజు. వలయాకారంగా నిల్చుని ఆఖరు వరకూ చూసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ వెర్రి కేకలతో తిరిగాడు పోతురాజు.

"దీని పెదర్శనకొచ్చిన డబ్బు నాది. కోసి వొంతు లేసుకొని మాంసాన్ని తీసుకొండి. దీంతోపాటు ఈ కొద్దిపాటి డబ్బు " అంటూ పోతురాజు డబ్బుతో పరుగు నడకల మీద ఇంటికి వచ్చాడు. తండ్రి వికృతాకారం చాటునుంచి చూసి విలవిల్లాడిపోతోంది బంగారం. ఎదురుపడిమాట్లాడనుకుని ముందు భయంతో రాలేకపోయింది.

'ఇది నా కూతరే కాదే! కన్నోడు సేసుకున్నడు దీనికింత ముద్దకూడెట్టాలి గాని నువ్వు నా దగ్గరున్నావని మాటమాటకీ డబ్బులు కొచ్చియ్యడమేనేటి? ఇదొట్టుకొని పారిపొమ్మను. మళ్ళీ... వచ్చిందో మేక పోతు పీకలా దీని పీకను కూడా కొరికి పారేస్తానే!' అని నూకాల్లల్లి చేతిలో డబ్బు పెట్టాడు.

ఇంతలో ప్రదర్శన దగ్గర నుంచి నిరసన తెలియజేయడానికి వచ్చిన తరుమబడ్డవారు కండ్లకు గంతలతో వచ్చి పోతురాజు శరీరాన్ని మేకులతో గోకి

'అది కార్చిన కన్నీరు దేశానికి శాపంరా! బ్రతకడాని కింతకన్న వేరే మార్గం లేదురా వెధవ నీకు! ఇందుకేరా ఈ కరువు కాటకాలు, గాలి వానలు, భూకంపాలు' అంటూ నినాదాలు చేస్తూ పారిపోయారు.

విప్లపాటులో జరిగిపోయిందానికి పోతరాజు తడబడిపోతున్నాడు.

సాహసించి బిందెడు నీళ్ళతో ముందుకు వచ్చి బంగారం తండ్రి శరీరం కడిగి తండుగుడ్డతో తుడిచింది.

"నీ కంటుకున్న మేకపోతు రక్తం" నీళ్ళతో కడిగాను నాన్నా! ఇంకా కారుతున్న రక్తం నీ ఒంటిది. ఇప్పుడు గాయాలతో బాధ పడుతున్నది నీవు గాని మేకపోతు కాదు నాన్నా!

సిగ్గుతో కూతురు ముఖం చూడలేక "నువ్వెప్ప డొచ్చావు బంగారం!" అని మాత్రమనగలిగాడు.

'రావలసిన సమయానికే వచ్చాను. నీలో మార్పు కోరి వచ్చానాన్నా! నీవిస్తున్న ప్రదర్శన సిగ్గులేని ప్రజలు చూస్తున్నారు. సిగ్గున్న ప్రభువులు మాత్రం చూసీ చూడనట్టే అనుమతిస్తున్నారు.' అంటుండగా కామయ్య తాత పిలుపు విన్నారు త్వరగా వచ్చి బండ ఎక్కమన్నట్టు .

తండ్రిని కూడా తనతోపాటే బండెక్కించింది

## రోజా అప్పల తిప్పలు

స్వంతంగా సినిమాలు తీసి చేతులు కాల్చుకున్న లిస్టులో రోజా కూడా ఎక్కింది కదా! 'సమరం', 'లాఠీఛార్జీ' దెబ్బతిని అప్పల వాళ్లు వెంటబడితే తెలుగు, తమిళంలో దొరిగిన సినిమాలన్నీ చేసి బాకీ తీర్చడానికి ప్రయత్నిస్తోందట. అయితే చెన్నైకి చెందిన ఓ ఆసామి ముందుగా తన బాకీ తీర్చితేనే గాని రోజా సినిమాలు తమిళంలో విడుదల కావడానికి వీల్లేదని కోర్టుకెక్కాడట. ఇలా ఉంటాయి సినిమా వాళ్ల కష్టాలు.



బంగారం. మార్గంలో తండ్రి మాట్లాడనే లేదు. దీనదాయళ్ గారి బంగాళాకు ఆనివున్న తోటలో కామయ్య బండాపాడు. పోతురాజు కామయ్య బండి దిగి వరి గడ్డి పరుచుకుని కూర్చున్నాడు.

'నాన్నా! నేను దీనదయాళ్ బాబుగారిని ఎవరు చూడకుండా రహస్యంగా కలవాలి. వారికి మా వార్డెన్ ఇచ్చిన జాబును అందజేసి రావాలి. ఈ విషయం మనకు తప్ప ఏ ఒక్కరికీ తెలియకూడదు. నీతోపాటు మన గ్రామానికి కూడా మేలు కలిగేలా చేస్తాను. ఈ డబ్బుల్తో మీ ఇద్దరూ భోంచేసి రండి" అని బలవంతం చేసి లేపింది తండ్రిని.

'నాన్నా! నిన్ను మేకులతో గీకి పారిపోయిన వారి ఆచూకీ కోసం చూడకు. నీ మీద వాళ్ళ కెందుకు నాన్నా కక్ష! బాధలు-కన్నీళ్ళు.... ఇలాంటివి నీకు తెలియాలని వాళ్ళలా చేసి పారిపోయారు. అల్లరి చేసే పిల్లన్ని తల్లిదండ్రులు తూలనాడుతారు బాగుపడమని. అలాగే నీ విషయంలో జరిగింది నాన్నా! వెళ్ళొస్తాను" అంటూ దీనదయాళ్ గది చేరుకుతుంది బంగారం.

ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు దీనదయాళ్.

బంగారం లోనికిపోయి వినయంగా నమస్కరించి, దీనదయాళ్ గతించిన భార్య ఫోటోకు వందనం చేసి పమిటతో శరీరాన్ని కప్పకుంటూ గోడకు చేరబడి కూర్చుంది.

ఎవరని అడిగితే భయపడుతుందని బంగారాన్ని దీనదయాళ్ కంటితో చూస్తున్నాడు.

"నా పేరు బంగారం బాబూ! హాస్టల్‌లో పని చేసుకుంటున్నాను. హాస్టల్‌కి కావలసిన సామాన్లన్నీ కామయ్యతో తమరే కదా పంపిస్తుంటారు. వార్డెన్ బాబుగారు మీకీ జాబు అతిరహస్యంగా ఇమ్మన్నారు". అని జాకెట్‌లో ప్లాస్టిక్ కవర్లో దాచి వుంచింది తీసి ఇచ్చింది.

"అందం వున్న బంగారం. అందుబాటులో వున్న బంగారం. ఏపుగా పెరిగిన బంగారం. అతి దగ్గరగా వచ్చి నిల్చుంది. జాబులోని విషయాలను ఏవీకానీ... ముందు బంగారాన్ని అందుకోవాలి" అనుకుంటూ ఇద్దరికీ కేరాజీలోని భోజనం వడ్డించాడు దీనదయాళ్.

"అన్నీ వున్నవాడిని. మనసుకు ఆనందం లేనివాడిని" అని బలవంతంగా బంగారం తన ఎదురుగా కూర్చుని భోంచేసేలా చేశాడు.

తన చిలిపి చర్యలకు ప్రతిఘటన లేకపోవడంతో బంగారంపై సర్వాధికారం పొందగలిగాడు దీనదయాళ్.

"ఈ తృప్తికి ప్రతిఫలంగా ఈ రెండు వందలు తీసుకో బంగారు!" అన్నా మాటలకు వెక్కి వెక్కి ఏడ్చింది.

"నేనలాంటి దాన్ని కాను బాబు! డబ్బులు గురించి కాదు. ప్రతీ గ్రామం నీటి సౌకర్యం లేక కకక్లట్లాడిపోతున్నాయి. మాది మెట్టుపాలెం గ్రామం. తమవద్ద గొట్టపు బావులు వేయించే పెద్దలారీలు... కావలసినంత పనివారు వున్నారట! మా మెట్టుపాలానికి మీ ద్వారా గొట్టపు బావులు కావాలి.

ఆ "నీటిబొట్టు గుట్టు" నా మానం బాబూ! కాని అది తమ కరుణరసమని బాహాటంగా అందరికీ చెప్పకుంటాను బాబూ!"

"అలాగే బంగారం! నీ ఎదురగా నిల్చోవడానికి నాకెంతో బిడియంగా వుంది. మీ గ్రామంతో పాటు మీ చుట్టు ప్రక్కల గ్రామాల్ని కూడా దత్తత తీసుకుంటాను" అంటూ వార్డెన్ రాసిన జాబు చెప్పాడు.

భయకంపితుడైన దీనదయాళ్ శరీరం ముచ్చెమటలతో నిండిపోయింది. ఫెన్‌కు మరీ దగ్గరా వెళ్ళి నిల్చున్నాడు.

"ఏం జరిగింది బాబూ?"

"సమయానికి ఈ జాబు తీసుకువచ్చి నన్నూ, మా అబ్బాయినీ వార్డెన్ బాబునీ కామయ్యనూ రక్షించావు బంగారం.... బెల్లం దిమ్మల మధ్య అతిరహస్యంగా దాచి గంజాయి నల్లమందు పంపిస్తున్నాను. ఇది కామయ్యకు కూడా తెలియదు. ఈ క్షణం నుంచి అక్రమ వ్యాపారం మానేస్తున్నాను..... రేపే మీ గ్రామంలో గొట్టపు బావి పని ప్రారంభం బంగారం".

"మంచి నిర్ణయం బాబూ! నా తండ్రికి ఏ పనీ లేదు. ఆయనను మీ పనివాళ్ళలో ఓ పనివాడిగా చేర్చుకోండి."

"అలాగే! కామయ్య హాస్టల్‌కు తీసుకు వెళ్ళవలసిన సరుకుల్ని నేనే దగ్గరుండి ఎక్కిస్తాను. రాత్రంతా నీవిక్కడే వుంటే నీ తండ్రి కామయ్య అనుమానించవచ్చు. పోయి అక్కడే నిద్రపో" అనగానే బంగారం కన్నీటిని తుడుచుకుంటూ తోటలోకి పోయింది.....

వారం రోజులు వ్యవధిలో పాతాళ గంగ మెట్టుపాలెం గ్రామంలో దీనదయాళ్ అభిమానం వెలన బంగారం "పణం పెట్టిన మానం వలన తడి ఆరిన గొంతులు తృప్తిగా నీరందుకుంటున్నాయి.



## చేపలు అమ్ముతున్న సోనాలీ బింద్రే

ఎంతసేపూ ఒళ్లు వొంపులూ చూపించడమేనా? మంచి అవకాశం ఇస్తే నటన అంటే ఏంటో చూపిస్తానని మొత్తుకున్న సోనాలీ బింద్రేకి మంచి అవకాశం వచ్చింది. ఓ వెరైటీ తెలుగు సినిమా కోసం రోడ్డు మీద బజ్జీలు అమ్మే దుకాణాల్లోనూ, బజార్లో చేపలు అమ్మే వాళ్ల ప్రక్కనా కూర్చుని మెళకువలు నేర్చుకుంటోంది సోనాలీ. అలాగే ఎక్కడైనా సోడాలు అమ్ముతూ కనిపించినా ఆశ్చర్యపోకండి అంతా నటన కోసమే.